

రోడ్డుపై పారుతున్న నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

హైదర్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో పైపులైన్ పగిలి రోడ్డుపై నీరు పారుతుండడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ గురువారం అధికారులతో కలిసి పైపులైన్ పగిలిన ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రియాంక, సూపర్‌వైజర్ నరేంద తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధనుంజయ నాయుడు

బీసీ సమాజం చైతన్యం కావాలి

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బీసీ సమాజం చైతన్యవంతమైనప్పుడే దేశంలో మౌలిక మార్పు వస్తుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయనాయుడు అన్నారు. కూకట్‌పల్లిలోని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జనాభా ప్రాతిపదికన అందరికీ స్వాతంత్ర్య ఫలాలు సమానంగా అందించాలన్నారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపురాజు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయిల్‌గౌడ్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్ట సొసైటీ రేషన్‌షాపు వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడంపై ప్రధాని మోదీకి బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం హెచ్‌ఎంటీ హిల్స్ అడ్డగుట్ట సొసైటీ రేషన్ షాపు వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ యాదవ్, సీహెచ్ చారి, సునీల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేశ్వరి, నాగరాజు పాల్గొన్నారు.



ఆస్‌బెస్టాస్ కాలనీలో మొక్క నాటుతున్న బీజేపీ నాయకులు

ఏన్డీఏకు 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు

కూకట్‌పల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఎన్డీయే సర్కార్ అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ నాయకులు గురువారం ఆస్‌బెస్టాస్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు బాలుయాదవ్ మాట్లాడుతూ మోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సుధాకర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్ ప్రధాన రహదారిలో గొర్రెలను విక్రయిస్తున్న వ్యాపారి

జోరందుకున్న గొర్రెలు, మేకల విక్రయాలు

అల్లాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ సందర్భంగా గొర్రెలు, మేకల విక్రయాలు జోరందుకున్నాయి. అల్లాపూర్, మోతీనగర్, బోరబండ ప్రాంతాల్లో మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మేకలు, గొర్రెలు తీసుకొచ్చి వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఒక్కో గొర్రె రూ. 12 వేల నుంచి రూ. 25 వేల ధర పలుకుతుందని మహారాష్ట్ర బీడ్ ప్రాంతం నుంచి వచ్చి గొర్రెలు విక్రయిస్తున్న వ్యక్తి తెలిపాడు.

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. నవీన్‌కుమార్ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

- కూకట్‌పల్లి, ఆంధ్రజ్యోతి

వ్యాధుల కాలం.. ఆరోగ్యం భద్రం!

వాతావరణంలో మార్పులతో విషజ్వరాల వ్యాప్తికి అవకాశం

- వర్షాలతో దోమల వృద్ధి
- డెంగీ, మలేరియా బారిన జనం
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యనిపుణులు

కూకట్‌పల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఒకవైపు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు, మరోవైపు అడపాదడపా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

● వర్షాలకు డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు, ఓపెన్ నాలాలు నిండి మురుగు నీరు బస్తీలు, కాలనీల్లోని రోడ్లపై పారడంతో పాటు ఇళ్ల పరిసరాల్లోనూ మురుగునీరు నిల్వ ఉంటోంది. దీంతో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, విషజ్వరాలతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే దోమల వృద్ధిని అరికట్టవచ్చని అంటున్నారు.



మూసాపేట గూడ్స్‌షెడ్‌రోడ్డులో నిలిచిన మురుగునీరు

వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో విషజ్వరాలపై ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తున్నారు. డెంగీ నిర్ధారణ అయితే వెంటనే రక్తకణాల పరీక్ష చేస్తున్నారు. ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్న రోగులకు రక్తం ప్లేట్‌లెట్స్ కోసం రెఫర్ చేస్తున్నారు. ప్రజలు తమ ఇళ్లలో కొద్దిపాటి రక్షణ తీసుకుంటే వ్యాధుల బారినపడకుండా రక్షించుకోవచ్చని వైద్య, మున్సిపల్ అధికారులు సూచిస్తున్నారు.

ఫాగింగ్‌పై దృష్టి

మరోవైపు దోమల నివారణ కోసం కూకట్‌పల్లి సర్కిల్ ఎంటమాలజీ అధికారులు ఫాగింగ్‌పై దృష్టి సారించారు. ఫాగింగ్ యంత్రాలను సిద్ధం చేసుకొని కాలనీల్లో ఫాగింగ్ చేస్తున్నారు. మైసమ్మచెరువు ఆనుకుని ఉన్న కాలనీల్లో దోమల బెడద ఎక్కువగా ఉండటంతో ఆయా కాలనీల్లో ఫాగింగ్‌కు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నివారణ ముందు పిచికారీ చేస్తున్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంటమాలజీ అధికారులు సూచిస్తున్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ప్రజలను కోరుతున్నారు.



మూసాపేట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో రోగులకు సూచనలు చేస్తున్న డాక్టర్ మౌనిక

నాలాల్లో వ్యర్థాల తొలగింపు

మరోవైపు జలమండలి అధికారులు నాలాల్లో దోమలు వృద్ధి చెందకుండా మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నాలాల్లోని వ్యర్థాలను, పూడిక మట్టిని ఇప్పటికే తొలగించారు.

వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

వాతవరణ మార్పులతో వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. విషజ్వరాలు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. తీవ్రమైన జ్వరంతో ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే ఆస్పత్రిలో వైద్యులను సంప్రదించాలి. దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

- డాక్టర్ మౌనిక, మూసాపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారి

దోమల నివారణకు చర్యలు



అకాల వర్షాలతో రోడ్లపై అక్కడక్కడ నిల్వ ఉన్న నీటిని తొలగిస్తాం. జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి ఇప్పటికే ఓపెన్ నాలాల్లో ఉన్న వ్యర్థాలను తొలగించాం. ఇంకా ఎక్కడైనా నాలాల్లో వ్యర్థాలు, పూడిక ఉంటే వెంటనే తొలగిస్తాం. ఎంటమాలజీ అధికారులు ఇప్పటికే ఫాగింగ్ ప్రక్రియ ప్రారంభించారు. మైసమ్మ చెరువు పరిసర కాలనీలో దోమల నివారణకు తగిన చర్యలు తీసుకుంటాం.

- కొడిచెర్ల మహేందర్ కార్పొరేటర్, మూసాపేట



వివేకానందనగర్‌లో మొక్క నాటుతున్న బీజేపీ నాయకులు ఎస్.వంశీరెడ్డి, మాధవరం కాంతారావు తదితరులు



కూకట్‌పల్లి సాయిబాబానగర్‌లో మొక్క నాటుతున్న బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వివేకానందనర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో గురువారం వివేకానందనగర్‌లో మొక్కలు నాటారు. బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. భావి తరాలకు ఆరోగ్యకరమైన పరిసరాలు అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరేష్, వడ్డేపల్లి రంగారావు, జిల్లా, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ సాయిబాబానగర్‌లో బీజేపీ నాయకులు గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో ఇంటికి ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర్యారావు, సూర్యప్రకాశ్, డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, సాయికుమార్ పాల్గొన్నారు.



లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన వీరయ్యగారి గంగిరెడ్డి కుమార్తె రెడ్డమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1.50 లక్షలు మంజూరయ్యాయి. చెక్కును ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి డివిజన్ల పరిధిలో 11మందికి రూ.11,01,276 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లబ్ధిదారులకు గురువారం చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, చంద్రమోహన్, చిరుమూర్తి రాజు, విమల, స్వప్న పాల్గొన్నారు.

పీజేఆర్ క్రీడా మైదానం బురదమయం

- భారీగా నిలుస్తున్న వర్షపు నీరు
- ఆడుకునేందుకు ఇబ్బంది పడుతున్న క్రీడాకారులు
- పట్టించుకునే వారు కరువు

యూసుఫ్‌గూడ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ డివిజన్ పరిధి లక్ష్మీనరసింహనగర్‌లోని పీజేఆర్ క్రీడా మైదానం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. మైదానం ఎదుట ఉన్న సీసీ రోడ్డు ఎత్తు కంటే మైదానం లోపల కిందకు ఉంటుంది. దీనివల్ల వర్షంనీరు బయటకు వెళ్లడం లేదు. వర్షం వచ్చిన ప్రతీసారి వరదనీరు మైదానంలోకి చేరుతోంది. బురద పేరుకుపోతుండడంతో క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

పేరుకుపోతున్న వ్యర్థాలు

పీజేఆర్ క్రీడా ప్రాంగణాన్ని నెలల తరబడి శుభ్రం చేయడం లేదు. దీంతో మైదానంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దోమలకు, ఈగలకు నిలయంగా మారింది. దీనికితోడు మైదానంలో ఉన్న మట్టికుప్పలు క్రీడాకారులు ఆడుకోవడానికి ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి క్రీడా మైదానం లోపల శుభ్రం చేసే లా జీహెచ్‌ఎంసీ శానిటేషన్, పారిశుధ్య సిబ్బందిని ఆదేశించాలని క్రీడాకారులు కోరుతున్నారు.



పీజేఆర్ క్రీడా మైదానంలో నిలిచిన వర్షం నీరు

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



క్రీడా మైదానానికి ఓ పక్క ఫెన్సింగ్ లేదు. ప్రాంగణంలో క్రికెట్ ఆడుకుంటున్నపుడు బంతి బయట పడుతుంది. దీంతో ఇబ్బంది అవుతుంది. సమీపంలోని ఇళ్ల వారు దుర్భాషలాడుతూ కొట్టడానికి వస్తున్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కల్పించుకొని పీజేఆర్ క్రీడా మైదానానికి ఓ పక్క ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలి.

ఆర్.కార్తీక్, క్రీడాకారుడు

బెంచీలు ఏర్పాటు చేయాలి



చుట్టుపక్కల బస్తీలకు పీజేఆర్ క్రీడా మైదానం ఒక్కటే ఉన్నది. ప్రతీ రోజు సాయంత్రం పిల్లలందరం ఆడుకుంటాం. ఆదివారం ఎక్కువ మంది ఆడుకోవడానికి వస్తున్నారు. ఆట ఆడిన క్రీడాకారుడు అలసిపోయి కూర్చోవడానికి బెంచీలు బల్లలు లేవు. మైదానం లోపల బెంచీలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

● కె.జయంత్, లక్ష్మీనరసింహనగర్

చెత్త ఎత్తడం లేదు



క్రీడా మైదానంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది. జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులకు చెప్పినా శుభ్రం చేయడం లేదు. మైదానం లోపల వ్యర్థాలు పేరుకుపోయాయి. చాలా రోజుల నుంచి ఉన్న మట్టికుప్పలను తొలగించాలి.

- జి.ప్రదీప్, విద్యార్థి



క్రీడా మైదానం ముఖద్వారం

డ్రగ్స్ కేసులో నిందితులు నగరానికి..

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.కోటి విలువైన డ్రగ్స్ పట్టుకున్న కేసులో నిందితులైన ఏపీకి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను తెలంగాణ పోలీసులు ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. కర్ణాటక నుంచి ఏపీకి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలించి విక్రయించిన కేసును ఈనెల 3న పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే. ఏ-1గా ఉన్న మూర్తి గుణశేఖర్‌తో పాటు పూజారి రాంచందర్ ఇద్దరూ తిరుపతిలోని ఏఆర్‌లో కానిస్టేబుళ్లుగా పని చేస్తున్నారు. వీరిద్దర్నీ బుధవారం ఏపీ పోలీసులు అదుపులో తీసుకోగా, గురువారం తెలంగాణ పోలీసులు ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్ తీసుకొచ్చారు. డ్రగ్స్ సరఫరా దారులు ఏ-9 శ్రీనివాస్‌రెడ్డి, ఏ-10 ఈశ్వర్‌రెడ్డితో పాటు కర్ణాటకకు చెందిన పెడ్లర్ ఏ-7 అప్పన్న మాత్రం పరారీలో ఉన్నట్లు కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

అప్పుల బాధతో జిమ్ ట్రైనర్ ఆత్మహత్య

అమీర్‌పేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఓ జిమ్ ట్రైనర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీకేరోడ్డులో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిగూడకు చెందిన సీహెచ్ నితీష్ (30) అదే ప్రాంతానికి చెందిన ఓ యువతిని 10 సంవత్సరాలుగా ప్రేమించి ఇటీవలే పెళ్లి చేసుకున్నాడు. కొంతకాలం క్రితం అమీర్‌పేట డీకేరోడ్డులోకి మకాం మార్చాడు. ఇక్కడ ఓ జిమ్‌లో ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు. (బుధవారం సాయంత్రం భార్య వ్యక్తిగత పని నిమిత్తం పుట్టింటికి వెళ్లింది. ప్రతి రోజూ జిమ్‌కు వెళ్లాల్సిన నితీష్ ఇంట్లోనే ఉండిపోయాడు. రాత్రి నితీష్‌కు తల్లి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. విషయాన్ని తన పెద్ద కొడుకు నిహాల్‌కు చెప్పింది. వెంటనే నితీష్ భార్యకు సమాచారం అందించి డీకేరోడ్డులోని నివాసానికి చేరుకున్నారు. తలుపులు వేసి ఉన్నాయి. పిలిచినా నితీష్ పలకకపోవడంతో తలుపులను పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడి వద్ద ఉన్న సెల్‌ఫోన్ మెసేజ్‌లను పరిశీలించగా.. పలు రుణ యాప్‌లలో అప్పులు తీసుకున్నట్లు తేలింది. అప్పుల బాధతోనే నితీష్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

ఎట్టకేలకు చెత్తను తొలగించారు

పేట్‌బషీరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): 'పారిశుధ్య నిర్వాహణ అధ్వానం .. అనారోగ్యం పాలవుతున్న జనం' పేరుకుపోయిన చెత్త అనే శీర్షికన ఈ నెల 3న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి శానిటేషన్ అధికారులు స్పందించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారు కావడంతో దుర్గంధం, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరిస్తూ జీడిమెట్ల గ్రామంలోని పాత ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో పేరుకుపోయిన చెత్తను 'ఆంధ్రజ్యోతి' తన కథనంలో ఉదహరించింది. ఈ నేపథ్యంలో పారిశుధ్య సిబ్బంది పాత ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గురువారం తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వీధి కుక్కలతో భయాందోళన

కుత్బుల్లాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శివారెడ్డినగర్, సాయినగర్, ప్రసూననగర్‌లలో వీధి కుక్కల బెడద పెరిగిపోయింది. కాలనీలోని రోడ్లపై సంచిస్తూ అటుగా వచ్చి పోయే వారి వెంటపడి కరిచేందుకు ప్రయత్నిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా శివారెడ్డినగర్ అసోసియేషన్ భవనం సమీపంలో కుక్కలు తిష్టవేస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ మతిన్ తదితరులు

3వ రోజు కొనసాగిన రెవెన్యూ సదస్సు

దుండిగల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సు గండిమైసమ్మ దుండిగల్ మండల పరిధిలోని బౌరంపేట, గాగిల్లాపూర్‌లలో 3వ రోజు కొనసాగింది. బౌరంపేటలో రైతులు పెద్ద సంఖ్యలో వచ్చారు. 166 సర్వే నెంబర్‌కు సంబంధించిన అసైన్డ్ భూములు తమ ఆధీనంలో ఉన్నాయని, తాము కబ్జాలో ఉన్నామని, పాసు పుస్తకాలను ఇవ్వాలని అర్జీ పెట్టుకున్నారు. అదే విధంగా గాగిల్లాపూర్‌లో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములను తమకు చెందే విధంగా పాసు పుస్తకాలను ఇవ్వాలని 17 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్యాంప్రకాష్ మాట్లాడుతూ, బౌరంపేట 166 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇప్పటి వరకు వ్యవసాయం చేసుకున్న వారిని గుర్తించడానికి ప్రత్యేకంగా రెవెన్యూ అధికారుల బృందం వచ్చి పరిశీలిస్తుందని, వారి పరిశీలన అనంతరం నిజంగా వ్యవసాయం చేసుకున్న వారికి పాసు పుస్తకాలను ఇస్తామన్నారు. గాగిల్లాపూర్‌లోని వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూమి విషయాన్ని మాత్రం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ నిర్ణయం ప్రకారం నడుచుకోవాల్సి వస్తుందని దరఖాస్తుదారులకు ఆర్డీఓ సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మతిన్, డీటీ, ఆర్ఐలు, వీఆర్‌ఓలు, వీఆర్ఏలు, సిబ్బంది ఉన్నారు.


మ్యాన్‌హోల్ నుంచి తీసిన వ్యర్థాలను తరలించకపోవడంతో రోడ్డంతా అయిన దృశ్యం

రోడ్డుపై మురుగు నీటి వ్యర్థాలతో ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ సాయినగర్ ప్రధాన రహదారుల్లోని మ్యాన్‌హోళ్లలోని వ్యర్థాలను స్థానికుల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ సిబ్బంది తొలగించి రోడ్డుపై వేశారు. వ్యర్థాలను అక్కడి నుంచి తరలించకుండా వదిలేయడంతో వాటిపై వాహనాలు వెళ్లడంతో రోడ్డంతా అయింది. దీంతో వ్యర్థాలతో దుర్వాసన వస్తోందని, ఉన్నతాధికారులు స్పందించి వ్యర్థాలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.


సుభాష్‌నగర్ డివిజన్ సూరారంకాలనీ రాంలీలామైదానం వద్ద గత కొన్ని నెలలుగా డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. ఈ విషయాన్ని వాటర్ వర్క్స్ అధికారులకు తెలిపి గురువారం శుభ్రం చేయిస్తున్న బీజేపీ నాయకులు వాసు, కల్యాణి, విజయేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్. - (జీడిమెట్ల -ఆంధ్రజ్యోతి)


కుంగిపోయిన మ్యాన్‌హోల్ జాలీ

శిథిలమైన మ్యాన్‌హోల్‌తో పొంచి ఉన్న ముప్పు

కుత్బుల్లాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ నుంచి విజయనగర్ కాలనీకి వెళ్లే రోడ్డు సరిహద్దులో వరద, మురుగునీరు వెళ్లేందుకు బాక్స్ డ్రైన్ నిర్మించారు. అయితే శుభ్రం చేయడంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వరద నీరు వెళ్లేందుకు జాలీ మ్యాన్‌హోల్‌ను ఏర్పాటు చేశారు. ఇటీవల భారీ వాహనాలు ఎక్కువగా వస్తుండటంతో మ్యాన్‌హోల్ జాలీ శిథిలమై కుంగిపోయింది. వాహనాలు రావొద్దని కొందరు సిమెంట్ ఇటుకలను హెచ్చరిక బోర్డులుగా పెట్టారు. రాత్రి సమయంలో అటుగా వచ్చి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నిబంధనలు బేఖాతర్!

- జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలో జోరుగా సిగ్నల్ జంపింగ్స్, మైనర్ డ్రైవింగ్
- చలాన్ల వసూళ్లకే పోలీసులు పరిమితం

కుత్బుల్లాపూర్, జూన్ 5: జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలేదు. ఏ రోడ్డులో చూసినా మైనర్లు వాహనాలను నడపడం, సిగ్నళ్లను జంప్ చేయడం, త్రిబుల్ రైడింగ్‌లు, హెల్మెట్‌లు ధరించకపోవడం నిత్యకృత్యమైంది. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధిస్తున్నా వాహనదారుల్లో చలనం రావడంలేదు. ఒకరి నిర్లక్ష్యం డ్రైవింగ్ వల్ల అతడితో పాటు తోటి వాహనదారులు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. ఏమైనా జరగరానిది జరిగితే మీపై ఆధార పడిన కుటుంబ సభ్యుల పరిస్థితి ఎలా ఉంటుందో గుర్తు చేసుకుని వాహనాలను నడపాలని పోలీసులు సూచిస్తున్నారు.

● ఇదిలా ఉండగా, నిబంధనలు పాటించకుంటే కౌన్సిలింగ్ చేయడం, విద్యాసంస్థలు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు భద్రతా నిబంధనలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించాల్సి ఉండగా, కేవలం కేసులు నమోదు, చలాన్ల వసూళ్లకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించని వారిపై ట్రాఫిక్ చట్టాలను కఠినంగా అమలు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.


హెల్మెట్ లేకుండా వెళ్తున్న వాహనదారులు


కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలో త్రిబుల్ రైడింగ్ చేస్తూ సిగ్నల్ దాటుతున్న మైనర్లు


ఒకే వాహనంపై ముగ్గురు వెళ్తున్న దృశ్యం


ఉషోదయ చౌరస్తాలో జీబ్రాలైన్ దాటుతున్న వాహనదారులు

శివపార్వతికి మహిళారత్న అవార్డు


శివపార్వతి అందుకున్న అవార్డు ఇదే

షాపూర్‌నగర్, జూన్5 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌కు చెందిన జాగృతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు, సోషల్ వర్కర్ శివపార్వతికి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా త్రివేణి సంఘం కల్చరల్ అసోసియేషన్ మహిళారత్న అవార్డును అందజేసింది. సంస్థ ఫౌండర్, అధ్యక్షులు డాక్టర్ ప్రజ రామన్న చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శివపార్వతి మాట్లాడుతూ గతంలో ఎన్నో అవార్డులు వచ్చాయి. కానీ ఈ అవార్డుతో సమాజసేవ చేసేందుకు తనపై భారం మరింత పెరిగిందన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

●దుండిగల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్

దుండిగల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) :ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమృత్ 2.0లో భాగంగా దుండిగల్ పెద్ద చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే విధంగా మల్లంపేటలో మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మీ ఇంటికి వచ్చే స్వచ్ఛ ఆటోలకు అందించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయొద్దని, అలా వేసిన వారికి జరిమానా విధిస్తామన్నారు. మున్సిపల్ స్వచ్ఛ ఆటోల నుంచి వచ్చే చెత్తను మున్సిపల్ డంపింగ్ యార్డు వద్ద గల డీఆర్‌సీసీ సెంటర్‌లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి తడి చెత్తను కంపోస్టు చేస్తారన్నారు.

అదే విధంగా పొడి చెత్తన రీసైక్లింగ్‌కు పంపిస్తామన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యల ను వర్షాకాలంలో భాగంగా ముందస్తుగా శుభ్రం చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు యాంటీ లార్వా మందును చల్లించాలని, నీటి నిల్వలున్న ప్రాంతాలలోనూ పిచికారీ చేయాలని సూచించారు. అదే విధంగా సాయంత్రం సమయంలో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య, రెవెన్యూ అధికారి ప్రభాకర్, ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, వార్డు ఆఫీసర్లు మెప్మా, మహిళా గ్రూపు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

●ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అమ్మవారి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆకాంక్షించారు. చింతల్ డివిజన్ రోడామిస్త్రీ నగర్‌లోని మధుర మీనాక్షి, వీరభద్రస్వామి ఆలయంలో జరుగుతున్న బోనాల వేడుకలకు గురువారం ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికులు కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఆలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, గాజులరామారం డివిజన్ పార్టీ అధ్యక్షుడు విజయరాంరెడ్డి, నేతలు ఆకుల ప్రభాకర్ గుప్తా, మక్సూద్ అలీ, అడ్వకేట్ కమలాకర్, బస్వరాజు, తెలంగాణ సాయి, దూలప్ప, రాజు, కృష్ణ, అంజి, మరస్వామి,సురేష్, స్వామి, నవీన్, ఆనంద్, మురుగేష్ పాల్గొన్నారు.

దైవారాధనతో మానసిక ప్రశాంతత

జీడిమెట్ల,జూన్5(ఆంధ్రజ్యోతి): దైవారాధనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని రామిరెడ్డి నగర్‌లో గల లక్ష్మీగణపతి, ఆంజనేయస్వామి, నవగ్రహదేవతల ఆలయ 14వ వార్షికోత్సవం, మల్లికార్జునస్వామి, షిరిడీ సాయిబాబా, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ తృతీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, టీటీకే శ్రీనివాస్, శ్రీకాంత్, సాయికిరణ్, శ్రీనివాస్, బాలరాజు, వామన్ పాల్గొన్నారు.


బాచుపల్లిలో కురుస్తున్న వర్షం

ఈదురు గాలులతో భారీ వర్షం

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో వర్షం పడటంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. కుత్బుల్లాపూర్, సుచిత్ర, కొంపల్లి ఉమామహేశ్వరకాలనీ, దూలపల్లి, బౌరంపేట, నిజాంపేట, జగద్గిరిగుట్ట, గాజులరామారం, భగత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాలలోని రోడ్లపై వరద నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.


కొంపల్లిలో రోడ్డుపై పారుతున్న వరద నీరు

డ్రగ్స్ కేసులో నిందితులు నగరానికి..

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.కోటి విలువైన డ్రగ్స్ పట్టుకున్న కేసులో నిందితులైన ఏపీకి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను తెలంగాణ పోలీసులు ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. కర్ణాటక నుంచి ఏపీకి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలించి విక్రయించిన కేసును ఈనెల 3న పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే. ఏ-1గా ఉన్న మూర్తి గుణశేఖర్‌తో పాటు పూజారి రాంచందర్ ఇద్దరూ తిరుపతిలోని ఏఆర్‌లో కానిస్టేబుళ్లుగా పని చేస్తున్నారు. వీరిద్దర్నీ బుధవారం ఏపీ పోలీసులు అదుపులో తీసుకోగా, గురువారం తెలంగాణ పోలీసులు ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. డ్రగ్స్ సరఫరా దారులు ఏ-9 శ్రీనివాస్ రెడ్డి, ఏ-10 ఈశ్వర్‌రెడ్డితో పాటు కర్ణాటకకు చెందిన పెడ్లర్ ఏ-7 అప్పన్న మాత్రం పరారీలో ఉన్నట్లు కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

వ్యభిచార ముఠా గుట్టు రట్టు

దుండిగల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) :దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా ప్రాంతంలోని క్రికెట్ స్టేడియం ఆవరణలో మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు బుధవారం రాత్రి ఓ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేశారు. ఇద్దరు సెక్స్ వర్కర్లతో పాటు ఇద్దరు విటులు, ఒక ఆర్గనైజర్‌ను అదుపులోకి తీసుకొని దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులకు పట్టుబడిన వారిలో ఒకరు అటవీ శాఖ ఉద్యోగి కుమారుడు కాగా, మరో వ్యక్తి పెట్రోలింగ్ వాహనం డ్రైవర్ సోదరుడిగా గుర్తించారు. వ్యభిచార ముఠా నిర్వాహకుడు దుండిగల్ తండాకు చెందిన ఆలయ పూజారి కుమారుడు అని సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్వాహకుడు శివ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో ఈ వృత్తిని ఎంచుకున్నాడు. తనకు తెలిసిన వ్యక్తుల ద్వారా లేదా.. ఆన్‌లైన్‌లో ఇతర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి ఈ ప్రాంతంలోనే వ్యభిచారం చేయిస్తున్నాడు. ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి విటులు మనోజ్, వంశీ, నిర్వాహకుడు శివతో పాటు ఇద్దరు సెక్స్ వర్కర్లను అదుపులోకి తీసుకొని దుండిగల్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్లాటును డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తి అరెస్ట్

దుండిగల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : ఓ మహిళ స్థలాన్ని ఆక్రమించి విక్రయించిన వ్యక్తిని దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మౌలాలికి చెందిన అన్వర్ ఖాతూన్(70) 1986లో మల్లంపేటకు చెందిన సారా అశోక్ కుమార్ అలియాస్ సారా అశోక్ వద్ద ప్లాటు కొనుగోలు చేసింది. సదరు ప్లాటు సర్వే నెంబర్ 195,196లోని 9 ఎకరాల 39 గుంటల భూమిలో ప్లాట్లు చేసి విక్రయించారు. ప్లాటు కొనుక్కున్న అన్వర్ ఖాతూన్ మౌలాలిలోనే ఉంటోంది. ఎవరూ రావడంలేదని గమనించిన మోహన్‌రెడ్డి, సారా అశోక్‌కుమార్‌లు ఎలాగైనా ఆ ప్లాటును ఆక్రమించాలని పథకం వేశారు. సారా అశోక్ ఆ ప్లాటును బాచుపల్లికి చెందిన మోహన్‌రెడ్డికి 2004లో డబుల్ రిజిస్ట్రేషన్ చేశాడు. చాలా రోజుల తర్వాత 2023లో ప్లాటును చూసుకొనేందుకు వచ్చిన అన్వర్ ఖాతూన్ తన ప్లాటును ఎవరో ఆక్రమించే యత్నం చేస్తున్నారని గ్రహించి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండు సంవత్సరాల పాటు దర్యాప్తు చేసిన పోలీసులు ఎట్టకేలకు సారా అశోక్‌కుమార్ డబుల్ రిజిస్ట్రేషన్ చేసి మోహన్‌రెడ్డికి అమ్మినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసి గురువారం అశోక్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు.

ప్రేమ విఫలమై వ్యక్తి ఆత్మహత్య


రజిబ్‌బోడ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలం కావడంతో మనస్తాపం చెంది ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరా బాద్ పోలీసుల కథనం ప్రకారం... అస్సాం రాష్ట్రానికి చెందిన రజిబ్‌బోడ (41) ఉపాధి నిమిత్తం కుత్బుల్లాపూర్ వెన్నెలగడ్డకు 11 ఏళ్ల క్రితం వచ్చి నివాసం ఉంటూ, క్యాప్సికమ్ సెక్యూరిటీ సంస్థలో గార్డ్‌గా పని చేస్తున్నాడు. ఇతడికి ఇటీవల ఓ యువతితో పరిచయమై ప్రేమగా మారింది. అయితే, రజిబ్‌బోడకు గతంలోనే మరో యువతితో వివాహం జరిగినట్లు ప్రేమికురాలికి తెలిసి దూరం పెడుతోంది. యువతి దూరం కావడం, పెళ్లికి నిరాకరిస్తుండటంతో మనస్తాపానికి గురైన రజిబ్‌బోడ ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం


సమావేశంలో మాట్లాడుతున్న పీసీబీ ఈఈ రాజేందర్

జీడిమెట్ల,జూన్5(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ ఇంజనీర్ బి.రాజేందర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో కాలుష్య నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మానవాళి మనుగడకు పర్యావరణం ఎంతో దోహదపడుతుందని, దీనిని పాడుచేసుకుంటే భావితరాలకు భవిష్యత్తు ఉండదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు కూడాకాలుష్యాన్ని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాజేందర్ సూచించారు. కార్యక్రమంలో ఐలా చైర్మన్ పీడీఎస్ఎన్ రాజు, జేఐఏ అధ్యక్షుడు కిషోర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధా, ఐలా కమిషనర్ వాణి, పీసీబీ శాస్త్రవేత్త జి.లింగయ్య, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు మొక్కలను పెంచాలి

పేట్‌బషీరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కాలుష్య నివారణకు మొక్కలను పెంచాలని కొంపల్లి పురపాలక సంఘం కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైజింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం పరిధిలోని దూలపల్లి లింగమయ్య చెరువు వద్ద సిబ్బందితో కలిసి ఆయన మొక్కలను నాటారు. అనంతరం వార్డు కార్యాలయంలో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ ఎస్ వెంకటేశం , వార్డు ఆఫీసర్లు , బిల్‌కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్స్ శానిటేషన్ సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి


.మొక్కలు నాటుతున్న ఈటల రాజేందర్

ప్రతి ఒక్కరూ మొక్కను నాటుకోవాలి

● ఎంపీ ఈటల రాజేందర్

పేట్‌బషీరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రకృతిని కాపాడుకోకపోతే మానవ మనుగడ కష్టమని, ప్రతి ఇంటి ముందు ఒక మొక్కను నాటుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొంపల్లి పురపాలక సంఘంలోని 1వ వార్డు వెంకటేశ్వరకాలనీలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఈటల హాజరై మొక్కలు నాటారు. ఇంటి ముందు నాటిన ప్రతి మొక్కను బతికించుకొనే బాధ్యత ఇంటి యజమాని చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, అర్బన్ కార్యదర్శి భరత్‌సింహారెడ్డి, అసంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజ్, మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితారావ్, జనార్ధన్‌రెడ్డి, మధు, అశోక్, శంకర్‌నాయిక్, మాధురిలు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకోవాలి


చిన్నారులతో మొక్కలు నాటిస్తున్న రవీందర్

షాపూర్‌నగర్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రకృతిని కాపాడకపోతే భావితరాలకు ద్రోహం చేసిన వారమవుతామని, మన చుట్టూ ఉన్న చెరువులను కాపాడుకోవాలని ప్రేమికుడు కొల రవీందర్ ముదిరాజ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేడపై తన ఇద్దరు మనుమరాళ్లతో మొక్కలు నాటించారు. అనేక రోగాలకు కారణమవుతున్న పాస్టిక్ వాడకాన్ని అందరూ తగ్గించాలని ఆయన సూచించారు.

మాతృశ్రీనగర్‌లో

రూ. 1.60 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు

మియాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాతృశ్రీనగర్‌లో రూ. 1.60 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ(యూజీడీ) నిర్మాణ పనులకు కార్పొరేటర్లు పూజిత, జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాతృశ్రీనగర్‌లో కొన్నిచోట్ల డ్రైనేజీ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయితే మాతృశ్రీనగర్, జనప్రియనగర్ ఫేజ్-2, రామకృష్ణనగర్, ప్రజయ్‌సిటీ కాలనీలలో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం అమీరుద్దీన్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారికి బహుమతి అందజేసిన శివసేనారెడ్డి

ఆరోగ్య తెలంగాణకు క్రీడలే ప్రధానం

గచ్చిబౌలి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలకు మంచి స్పందన వచ్చిందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. గురువారం గచ్చిబౌలి స్టేడియంలో వేసవి శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ఏడాదికన్నా ఈ సంవత్సరం రెట్టింపు సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. ఆరోగ్య తెలంగాణకు క్రీడలే ప్రధానమని అన్నారు. అంతకుముందు వేసవి శిక్షణ శిబిరాల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంవీఆర్ ఛైర్మన్ మూల వెంకటేశ్‌గౌడ్, గచ్చిబౌలి స్టేడియం పరిపాలనాధికారి మధు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి డివిజన్ల పరిధిలో 11మందికి రూ.11,01,276 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లబ్ధిదారులకు గురువారం చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, చంద్రమోహన్, చిరుమూర్తి రాజు, విమల, స్వప్న పాల్గొన్నారు.


రోడ్డుపై పారుతున్న నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

హైదర్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో పైపులైన్ పగిలి రోడ్డుపై నీరు పారుతుండడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ గురువారం అధికారులతో కలిసి పైపులైన్ పగిలిన ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ ఏఈ ప్రియాంక, సూపర్‌వైజర్ నర్రేంద తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

బీసీ సమాజం చైతన్యం కావాలి

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బీసీ సమాజం చైతన్యవంతమైనప్పుడే దేశంలో మౌలిక మార్పు వస్తుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయనాయుడు అన్నారు. కూకట్‌పల్లిలోని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జనాభా ప్రాతిపదికన అందరికీ స్వాతంత్ర్య ఫలాలు సమానంగా అందించాలన్నారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపురాజు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయిల్‌గౌడ్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా విశ్వేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

చందానగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లోని షిరిడి సాయిబాబా, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా మంటపారాధన, నిత్యహోమం, అష్టోత్తర శతకలశాభిషేకం, చండీహోమం, నంది వాహన సేవ, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఛైర్మన్ యువీ రమణమూర్తి, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

బేగంపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన మహేష్(37) ఉపాధి కోసం నగరానికి వచ్చి మూసాపేటలో నివసిస్తున్నాడు. మేస్త్రీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. బుధవారం పినాక్ గార్డెన్ వద్ద ప్రహరీ నిర్మాణ పనికి వెళ్లాడు. సాయంత్రం 4 గంటల సమయంలో గోడ నిర్మిస్తుండగా సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ షాక్ తగలడంతో కిందపడిపోయాడు. ఆస్పత్రికి తరలించేలోపే మృతిచెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పార్వతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బొటానికల్ గార్డెన్‌లో నెమలి విహారం, కెమెరాల్లో బంధిస్తున్న ప్రకృతి ప్రేమికులు


సీడ్‌బాల్స్ తయారీలో పాల్గొన్న జేఎన్‌యూటీ విద్యార్థులు, అధికారులు, ప్రకృతి ప్రేమికులు

ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొడదాం

రాయదుర్గం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బొటానికల్ గార్డెన్‌లో అటవీ అభివృద్ధి సంస్థ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొడదాం అనే థీమ్‌తో గురువారం కార్యక్రమం నిర్వహించింది ఉదయం 6 నుంచి 8 గంటల వరకు బర్డ్‌వాక్‌తో కార్యక్రమం ప్రారంభించారు. 20 మంది పక్షి ప్రేమికులు పాల్గొని స్థానిక, వలస పక్షులను గమనిస్తూ నడకను కొనసాగించారు. ఉదయం 10 గంటలకు ప్లాస్టిక్ కాలుష్యంపై నేచురలిస్ట్ అపరంజని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, మానవుల ఆరోగ్యానికి ఎదురవుతున్న ప్రమాదాలను ఆమె వివరించారు. ఉదయం 10.30 నుంచి 11.15 గంటల వరకు డాక్టర్ వీర కిషోర్(బొటానిస్ట్) నేతృత్వంలో స్థానిక జాతుల విత్తనాలతో సీడ్‌బాల్ తయారీ ప్రదర్శన జరిగింది. జేఎన్‌టీయూ కళాశాలకు చెందిన 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మొక్కల ప్రత్యేకతలు, వాటి ఉపయోగాల గురించి డాక్టర్ వీర కిషోర్ వివరించారు. ఏకో టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ వి. తనూజ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి హానితోపాటు అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. టీజీఎఫ్‌డీసీ అధికారులు డీవీ రెడ్డి, కిరణ్‌కుమార్, వి. లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై ప్రజల్లో అవగాహన పెరగాలి



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆనంద్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్

రాయదుర్గం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో అత్యధిక ప్లాస్టిక్ ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో చైనాలో 29 శాతం, యూరోపియన్ దేశాల్లో 18 శాతం, ఆసియా దేశాల్లో 17 శాతం అని, ప్లాస్టిక్‌తో ప్రమాదం పొంచి ఉందని డాక్టర్ ఆనంద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో పొల్యూషన్ థీమ్‌తో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ మాట్లాడుతూ 2020లోనే కేంద్రప్రభుత్వం సింగిల్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినప్పటికీ ఆయా వస్తువులు ఇంకా మార్కెట్‌లోకి వస్తూనే ఉన్నాయన్నారు. నగరంలో రోజూ ఉత్పత్తి అవుతున్న సుమారు 6,500 మెట్రిక్ టన్నుల చెత్తలో 60 నుంచి 70శాతం ప్లాస్టిక్ ఉత్పత్తులే ఉంటున్నాయని, వీటిలో అధికంగా ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ సీసాలతో పాటు ఇంట్లో వాడే ప్లాస్టిక్ వస్తువులేనన్నారు. ప్లాస్టిక్ వాడకంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలన్నారు. కార్యక్రమంలో ఎస్కీ డైరెక్టర్ జి. రామేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి

మియాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని కాంగ్రెస్ పార్టీ శేరలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్‌గౌడ్ ఆధ్వర్యంలో రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు. నగర మిద్దె తోటల వ్యవస్థాపక అధ్యక్షుడు హర్కర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీఆర్ ఫౌండేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో 70 వేల మొక్కలు నాటామని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ సభ్యులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న జగదీశ్వర్‌గౌడ్


సీఆర్ ఫౌండేషన్‌లో మొక్క నాటుతున్న మిద్దె తోటల సంస్థ సభ్యులు

పర్యావరణాన్ని కాపాడండి : ఎమ్మెల్యే గాంధీ


గోల్డెన్ తులిప్ కాలనీలో మొక్క నాటిన ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం సంతోషకరమన్నారు. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడితే అది మనలను కాపాడుతుందన్నారు. ఏఎంఓహెచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ భరత్, విద్యాసాగర్ రెడ్డి, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



భెల్ టౌన్‌షిప్‌లో నిర్వహించిన ర్యాలీలో అధికారులు, కార్మికులు

భెల్‌కాలనీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని భెల్ పీఈ అండ్ ఎస్‌డీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లో కార్మిక సంఘాలు, అధికారులతో కలిసి గాంధీ విగ్రహం వద్ద నుంచి నెహ్రూ పార్కు వరకు గురువారం గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములం అవుదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హానికరంగా మారిన ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించాలన్నారు. వ్యర్థాలను సేంద్రియ ఎరువులుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేయడం ద్వారా మంచి ఫలితాలు రాబట్టవచ్చన్నారు. కార్మిక సంఘాల నాయకులు, పలు విభాగాల అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎన్. వంశీరెడ్డి ఆధ్వర్యంలో గురువారం వివేకానందనగర్‌లో మొక్కలు నాటారు. బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి తరాలకు ఆరోగ్యకరమైన పరిసరాలు అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. నాయకులు నరేష్, వడ్డేపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న కాంతారావు

ఒకేసారి మూడు నెలల రేషన్‌తో

షాపుల వద్ద ప్రజల బారులు

- ఉదయం 5 గంటలకే క్యూ కడుతున్న వైనం

గచ్చిబౌలి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడంతో శేరిలింగంపల్లి మండలంలో షాపుల వద్ద వినియోగదారులు బారులు తీరుతున్నారు. ఉదయం 5 గంటలకే రేషన్ షాపుల వద్ద క్యూ కడుతున్నారు. గతంలో షాపుకు వెళ్లి 10 నిమిషాల్లో రేషన్ తీసుకునే వారు. ప్రస్తుతం మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడంతో సర్వర్ డౌన్‌తోపాటు 15 నుంచి 20 నిమిషాల సమయం పడుతుందని కార్డులు దారులు అంటున్నారు. ఒక నెల కోటా కోసం రెండు సార్లు తంబింగ్ వేయాల్సి వస్తోందని వాపోయారు. రేషన్ షాపుల్లో కొత్త విధానంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు డీలర్లు అంటున్నారు. పాత పద్ధతిలోనే సరుకులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.


గోపీనగర్ రేషన్ షాపు వద్ద వేచివున్న ప్రజలు

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

హైదర్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడంపై ప్రధాని మోదీకి బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం హెచ్ఎంటీ హిల్స్ అడ్డగుట్ట సొసైటీ రేషన్ షాపు వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ యాదవ్, సీహెచ్ చారి, సునీల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేశ్వరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్ట సొసైటీ రేషన్‌షాపు వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

అప్పుల బాధతో జిమ్ ట్రైనర్ ఆత్మహత్య

అమీర్‌పేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఓ జిమ్ ట్రైనర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీకేరోడ్డులో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిగూడకు చెందిన సీహెచ్ నితీష్ (30) అదే ప్రాంతానికి చెందిన ఓ యువతిని 10 సంవత్సరాలుగా ప్రేమించి ఇటీవలే పెళ్లి చేసుకున్నాడు. కొంతకాలం క్రితం అమీర్‌పేట డీకేరోడ్డులోకి మకాం మార్చాడు. ఇక్కడ ఓ జిమ్‌లో ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు.(బుధవారం సాయంత్రం భార్య వ్యక్తిగత పని నిమిత్తం పుట్టింటికి వెళ్లింది. ప్రతి రోజూ జిమ్‌కు వెళ్లాల్సిన నితీష్ ఇంట్లోనే ఉండిపోయాడు. రాత్రి నితీష్‌కు తల్లి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. విషయాన్ని తన పెద్ద కొడుకు నిహాల్‌కు చెప్పింది. వెంటనే నితీష్ భార్యకు సమాచారం అందించి డీకేరోడ్డులోని నివాసానికి చేరుకున్నారు. తలుపులు వేసి ఉన్నాయి. పిలిచినా నితీష్ పలకకపోవడంతో తలుపులను పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడి వద్ద ఉన్న సెల్ ఫోన్ మెసేజ్‌లను పరిశీలించగా.. పలు రుణ యాప్‌లలో అప్పులు తీసుకున్నట్లు తేలింది. అప్పుల బాధతోనే నితీష్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాదాపూర్‌లో జోనల్ కమిషనర్ పర్యటన

మియాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్‌లో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే గురువారం పర్యటించారు. కాకతీయ హిల్స్‌లో సీసీ రోడ్డు, ఆదిత్యనగర్, సుభాస్‌చంద్ర బోస్‌నగర్, ఇజ్జత్‌నగర్, బిక్షపతి ఎన్‌క్లేవ్ తదితర కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


మాదాపూర్‌లో పర్యటిస్తున్న జోనల్ కమిషనర్

ముగిసిన జ్ఞాన సరస్వతి వార్షికోత్సవాలు

భెల్‌కాలనీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులపాటు కనులపండువగా సాగిన జ్ఞానసరస్వతి అమ్మవారి వార్షికోత్సవాలు హంసవాహన ఊరేగింపుతో గురువారం ముగిశాయి. భెల్ టౌన్‌షిప్‌లోగల వేంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవాస్థాన ప్రాంగణంలోగల జ్ఞాన సరస్వతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


శాకాంబరి అలంకరణలో అమ్మవారు

మనూలో ముగిసిన ఎన్‌సీసీ ట్రైనింగ్ క్యాంప్

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నేషన్ ఫస్ట్(దేశానికి ప్రథమ ప్రాధాన్యం) అనేలా ఎన్‌సీసీ క్యాడెట్‌లు పనిచేయాలని మనూ వీసీ ప్రొఫెసర్ ఐనుల్‌హసన్ అన్నారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో 1టి ఆర్టిలరీ బ్యాటరీ హైదరాబాద్ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు నిర్వహించిన వార్షిక ఎన్‌సీసీ క్యాంప్ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లకు పతకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎ అజీమ్, ఒమేగా ఆస్పత్రి క్రిటికల్ కేర్ హెచ్‌ఓడీ డాక్టర్ మహతీ ప్రియదర్శినితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్ నుంచి గచ్చిబౌలి బస్‌డిపో వరకు

రోడ్డు విస్తరణ ఎప్పుడో?

- 15 ఏళ్లు అవుతున్నా ముందుకు సాగని పనులు
- పట్టించుకోని అధికారులు

గచ్చిబౌలి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బొటానికల్ గార్డెన్ నుంచి గచ్చిబౌలి బస్‌డిపో వరకు గల రోడ్డు విస్తరణ పనులను అధికారులు గాలికి వదిలేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంభమైన పనులు సుమారు 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బొటానికల్ గార్డెన్ నుంచి మసీదుబండ మీదుగా బస్‌డిపో ఎదుట గల పాత ముంబాయి రహదారిని కలుపుతూ 120 ఫీట్ల రోడ్డు పనులను ప్రారంభించారు. బొటానికల్ గార్డెన్ నుంచి మసీదుబండ వరకు పనులు పూర్తిచేశారు. అక్కడి నుంచి పనులను నిలిపివేశారు. గ్రామంలో సుమారు 40 మంది ఆస్తులు కోల్పోతున్నారు. వారు రోడ్డు వేయకుండా అడ్డుకోవడంతో పనులను నిలిపివేసినట్లు అధికారులు చెబుతున్నారు. కొంతమంది యజమానులు టీడీఆర్‌కు అంగీకరించినా, మరికొంతమంది నష్టపరిహారం అడుగుతున్నట్లు తెలిసింది. అధికారులు ఆస్తులు కోల్పోతున్న వారితో మాట్లాడి నష్టపరిహారం చెల్లించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. 15 సంవత్సరాలైనా రోడ్డు విస్తరణ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం విచారకరమని ప్రజలు వాపోతున్నారు.

పనులను త్వరలో ప్రారంభిస్తాం

తాను ఇటీవల బదిలీపై వచ్చాను. విషయం తన దృష్టికి వచ్చింది. నష్టపరిహారం విషయంలో జాప్యం జరిగింది. ఆస్తులు కోల్పోతున్న వారితో మాట్లాడుతున్నాం. రోడ్డు విస్తరణ పనులను త్వరలో ప్రారంభిస్తాం.

- ప్రశాంతి, ఉపకమిషనర్ శేరిలింగంపల్లి

రోడ్డు విస్తరణ నిలిచిపోవడం బాధాకరం

రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడం బాధాకరం. ఆస్తులు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించి పనులను వెంటనే ప్రారంభించాలి.

- ఎల్లేశ్, సుదర్శన్‌నగర్ కాలనీ



విస్తరణకు నోచుకోని మసీదుబండ గ్రామం వద్ద రోడ్డు

జోరందుకున్న

గొర్రెలు, మేకల విక్రయాలు

అల్లాపూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ సందర్భంగా గొర్రెలు, మేకల విక్రయాలు జోరందుకున్నాయి. అల్లాపూర్, మోతీనగర్, బోరబండ ప్రాంతాల్లో మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మేకలు, గొర్రెలు తీసుకొచ్చి వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఒక్కో గొర్రె రూ. 12 వేల నుంచి రూ. 25 వేల ధర పలుకుతుందని మహారాష్ట్ర బీడ్ ప్రాంతం నుంచి వచ్చి గొర్రెలు విక్రయిస్తున్న వ్యక్తి తెలిపాడు.


అల్లాపూర్ ప్రధాన రహదారిలో గొర్రెలను విక్రయిస్తున్న వ్యాపారి